# సత్యవాక్కు

# THE WORD OF TRUTH



## క్రైస్తవ మాసపత్రిక

OCTOBER 2006

సంవత్సర చందా రూ. 50/-

## సంక్షిప్త వార్తలు

2006 సెప్టెంబరు 3వ తేదీ ఆదివారం రిక్కీ గూటం గారు, వారి సతీమణి సుదీప గారితో కలిసి గొల్లపాలెంలో సోదరులు జాన్‌మోషే గారి ఆధ్వర్యమున నడుపబడిన క్రీస్తుసంఘ యువకుల కూడికలో పాల్గొనిరి. రిక్కీగారు వాక్య పరిచర్య చేసిరి. తదుపరి అక్కడ స్థానిక సంఘ విధవరాండ్రకు చీరలు, బియ్యం వగయిరా అందజేసిరి. ఇందు నిమిత్తమై కాకినాడ ఇంద్రపాలెంలో యున్న సంఘము ద్రవ్యసహాయము చేసిరి. జాన్‌మోషే గారు ఇంద్రపాలెంలో కూడ సువార్త పరిచర్య చేయుచున్నారు.

సెప్టెంబరు 4వ తేదీ సోమవారం కృష్ణా జిల్లా హనుమాన్‌జంక్షన్ లో యున్న క్రీస్తు సంఘము ఏర్పాటు చేసిన సువార్త కూటములో రిక్కీ గూటం గారు వాక్యపరిచర్య చేసిరి. కూటము అనంతరము 4 గురు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. సోదరులు జోజిబాబు గారు అక్కడ వాక్యపరిచర్య చేయుచున్నారు.

సెప్టెంబరు 6వ తేదీ బుధవారం రిక్కీ గూటం గారు తూర్పుగోదావరి జిల్లా డెల్టా ప్రాంతములో ఇటీవల సంభవించిన వరద బాధిత ప్రాంతములను,అక్కడి క్రీస్తుసంఘములను దర్శించి వారికి సహాయము నందించిరి. కొండుకుదురు, సిరిపల్లి, కొత్త జగన్నాథపురం, తొత్తరమూడి, శానపల్లిలంక, మూలపొలం గ్రామములను దర్శించి స్వయంగా వారికి బియ్యం, చీరలు దుప్పట్లు పంచిపెట్టిరి. అయా ప్రాంతములలో యున్న క్రైస్తవులు రిక్కీ గారి పరిచర్యను ప్రశంసించిరి. దేవునికి బహుగా స్తుతులు చెల్లించిరి.

సెప్టెంబరు 7వ తేదీ గురువారం రిక్కీగారు రాజోలు మండలం మాకనపాలెంలోను, ఈదర గ్రామములోను పైవిధముగా వరద బాధితులైన క్రీస్తుసంఘస్థులకు అయన చేతులమీదగా సహాయమునందించిరి. మాకనపాలెంలో సోదరులు కుసుమ ఐజక్ గారును, ఈదరలో సత్యనారాయణ గారును సువార్త చాటుచున్నారు.

సెప్టెంబరు 12వ తేదీ మంగళవారం రాజమండ్రి సారంగధరమెట్టలో, రామదాసు పేట ఏరియా క్రీస్తుసంఘము నిర్మించిన బైబిలు లైబ్రరీ మరియు

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

P.O. Box - 80, Kakinada, A.P. 533 001
Ph : 0884 - 2363722

Editor :
**Joshua Gootam**

*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి 27 | అక్టోబర్ 2006 | సంచిక 3

## విజ్ఞాన శాస్త్రము - బైబిలు -2

*(The Bible and Science)*

క్రీ॥పూ॥ 2000 సం॥ల క్రితము జీవించిన గోత్రకర్తయగు యోబు బైబిలునందు వ్రాసిన గ్రంధములోని వైజ్ఞానిక సంగతులను ఈ సంచికలో మరికొంత తెలిసికొందము. గత సంచికలో యోబు 26:7వ వచనము లోని మొదటి భాగమునే మనము గమనించి అతడు కొన్ని వేలసంవత్సరముల క్రితమే వ్రాసిన సంగతి నూటికి నూరుపాళ్లు వైజ్ఞానికముగా సత్యమని ఈనాడు మన శాస్త్రజ్ఞులు కనుగొనినట్లు గ్రహించితిమి. ఈ వచనము ఇట్లు చెప్పుచున్నది: "శూన్యమండలము పైని ఉత్తరదిక్కున నున్న ఆకాశ విశాలమును ఆయన వరచెను. శూన్యము పైని భూమిని వ్రేలాడచేసెను".

యోబు వ్రాసిన ఈ వాక్యములోని రెండవ భాగము కూడ వైజ్ఞానికముగా

బహు గంభీరమైనది. అది ఆశ్చర్యకరమైన విజ్ఞానమును కనబరచుచున్నది. భూమి దేనిపై ఆధారబడియున్నదో ఎరుగక అనేక శతాబ్దములు తరబడి మానవులు రకరకాల సిద్ధాంతములను ప్రబోధించేవారు. పురాతన గ్రీసు దేశస్థులు, రోమీయులు వారి కాల మందు బహు విజ్ఞానమును సంపాదించినవారనబడెడి వారు. అట్టివారు భూమి చతురస్రాకారముగ యున్నదనియు, అది నాలుగు స్థంభములపై ఆధారపడియున్నదనియు నమ్మిరి. మరికొందరయితే అట్లాసు అనే గంభీర పురుషుడు భూమిని తన భుజస్కంధములపై మోయు చున్నాడనియు తలంచిరి. హిందూ దేశస్థులయితే అదిశేషుడు ఎనిమిది భూమిని మోయుచున్నాడని కొందరు, ఏనుగులు దానిని మోయుచున్నవని మరికొందరు నమ్ముచుండెడి వారు. మరికొందరయితే ఈ భూమి నీటిమీద తేలుచూయున్నదనియు, ఎవడైనను భూమి చివరి అంచులవరకు వెళ్లిన యెడల అతడు నాశనమైపోవుననియు తలంచెడివారు. అయితే క్రీ॥శ॥ 15వ శతాబ్ధములో కొలంబస్ అనునతడు భూమి గుండ్రముగా యున్నదని చెప్పగా అతడు హేళన చేయబడెను. అటు తరువాత మెజెల్లన్ అను నతడు సముద్రయానము జరిపి భూమిని చుట్టివచ్చిన తరువాతనే భూమి శూన్యములో వ్రేలాడు ఒక గోళము అని మానవులు విశ్వసించిరి. ఈనాడయితే అనేక అంతరిక్ష యాత్రికులు భూమిని వదలి చంద్రునివైపు ప్రయాణిస్తూ భూమి శూన్యములో వ్రేలాడుచున్న యొక గోళమని వర్ణించగా అది ప్రశ్నింప తగని సత్యమని మనందరము నమ్ముచున్నాము. ఈగొప్ప సత్యమును మానవులు ఈ మధ్యనే కనుగొనగా, ఇంచుమించు 4000 సం॥ల క్రితమే "దేవుడు భూమిని శూన్యములో వ్రేలాడజేసెను" అని యోబు బైబిలునందు వ్రాసెను. అయితే ఎన్నడును అంతరిక్ష యానము నెరుగని యోబు ఈ గొప్ప సత్యము నెట్లు వ్రాయగలిగెను? దానికున్న జవాబు ఒక్కటే ఒకటి యున్నది - భూమిని చేసిన దేవుడు యోబుకు తెలియజేసి తన గ్రంథమందు ఈ సంగతిని లిఖింపజేసెను.

యోబు వ్రాసిన గ్రంధము బైబిలు

నందు మీరు జాగ్రత్తగా చదివిన యెడల, నేటి మన వైజ్ఞానిక శాస్త్రజ్ఞులు కనుగొనుచున్న అనేక సంగతులను గూర్చి అతడు కొన్ని వేల సంవత్సరము లకు ముందే అందు లిఖించియున్నట్లు గ్రహింపగలరు. యోబు గ్రంధము 38వ అధ్యాయము ఒక్కదానిలోనే ఇంచు మించు 40 వైజ్ఞానిక శాస్త్రపు సత్యములు కనబడును.

యోబు 38:7లో "ఉదయ నక్షత్రములు ఏకముగా కూడి పాడి నప్పుడు" అని వ్రాయబడి యున్నది. ఈ సంగతి మానవులకు గొప్ప మర్మమువలె గత శతాబ్దము వరకు యుండెను. అయితే వెలుగునకు ధ్వని పుట్టించే గుణమున్నదని ఆధునిక శాస్త్రజ్ఞులు కనుగొనిరి. వెలుగు (light), ధ్వని (Sound) అనునవి ఒకదాని కొకటి మిక్కిలి సంబంధము గలవి. సరియైన పరికరము మనయొద్ద ఉన్నయెడల వెలుగును ధ్వనిగా మార్చ వచ్చును. ఈ సూత్రమే మాట్లాడు చలన చిత్రములలో ఉపయోగించబడినది. మీరెన్నయినను సినిమా ఫిల్మును చూచిన యెడల దానికి ఒక ప్రక్క వంకరలుగా యున్న గీత యొకటి యుండును. దానిని 'ధ్వనిజాడ' లేక (Sound Track) అని యందురు. ఈ ధ్వని జాడగుండాపోయిన కాంతి కిరణములు 'ఫొటో ఎలిక్ట్రిక్ సెల్' అను పరికరము వలన తెరమీద కన్పడు బొమ్మల స్వరముగా మార్చబడును. నిజానికి వెలుగునే ధ్వనిగా మార్చి ఈ రోజులలో మనము అనేక పరికరములు ద్వారా వినగల్లుగుచున్నాము. అందు వల్లనే ఉదయ నక్షత్రములు ఏకముగా కూడి పాడినవి, అనగా వాటి యొద్ద నుండి వచ్చు వెలుగును శబ్దముగా మార్చి వినగలమని భక్తుడైన యోబు వేలకొలది సంవత్సరములకు ముందే తన గ్రంధమందు వ్రాసెను.

యోబు 38:35లో దేవుడు యోబును ఇట్లు ప్రశ్నించెను. "మెరుపులు బయలు వెళ్ళి - చిత్తము ఉన్నామని నీతో చెప్పునట్లు నీవు వాటిని బయటకు రప్పింపగలవా?" మెరుపులను మానవులు ఒడిసి పట్టుకొనగలరని బహుశ యోబు ఎరిగి యుండక పోవచ్చును. అయితే ఈనాడు మెరుపు లను మానవులు గుమి గూర్చి వాటిని తమ చెప్పుచేతలలో నుంచుకొని

యున్నారు. మెరుపులు విద్యుచ్ఛక్తియే. ఒక్క మీటను నొక్కినంత మాత్రముననే మన యిండ్లలోను, పట్టణములలోను యంత్రములునడుపగలుగునట్లును మానవులు నేడు సాధించియున్నాడు. నేడు మనము రేడియో, టెలివిజన్, టెలిఫోనులను అతి సునాయాసముగా వినియోగించు చున్నామంటే దాని యర్థమేమిటి? విద్యుచ్ఛక్తిని ఒడిసి పట్టుకొని దానిచే 'చిత్తము, ఉన్నామని' యన్నట్టుగా పనిచేయించు కొనుటయే గదా? క్రీ॥శ॥ 21వ శతాబ్దములో ఇంత ఆశ్చర్యకర మైన సంగతులు జరుగునని క్రీస్తుకు పూర్వము 21వ శతాబ్దములో యోబుకు బయలు పరచిన వాడెవడు?దేవుడే గదా!

"నీవు హిమము యొక్క నిధులలోనికి జొచ్చితివా?" యని యోబును దేవుడు మరల ప్రశ్నించెను (యోబు 38:22). హిమములో నిధులున్నవని యోబుకు మాత్రమేలాగు తెలియును? అంతేకాదు, కెనడా దేశపు వ్యవసాయ శాఖకు డైరక్టర్‌గా పనిచేసిన డాక్టర్ ఫ్రాంక్ టి.షట్ అనునతడు అనేక పరిశోధనలు చేసి, హిమము వాతావరణము లోని కొన్ని రసాయనికములను పోగుచేసి ఎరువులుగా తయారు చేయగలదని చెప్పువరకు ఆ సంగతి ఎవరికిని తెలియనేలేదు. పాశ్చాత్యదేశములలో హిమము (Snow) ఎక్కువ కురియునని మనందరము బాగుగా ఎరిగినదే. అందుకనే కాబోలు, పాశ్చాత్య దేశస్తులు అందరికంటె ఎక్కువ ఆహారధాన్యము లను పండించి, యించుమించు ప్రపంచ మంతటికి సరఫరా చేయగలుగు చున్నారు.

భూమి యొక్క అకారమును గూర్చి ప్రజలలో రకరకాల సిద్ధాంతము లుండెడివి. అది బల్లపరుపుగా యున్నదని సాధారణముగ మన పూర్వీకులు అందరు నమ్మెడివారు. మరికొందరయితే అది ఒక పెద్దడ్రమ్ము వలె యున్నదని తలంచేవారు. పురాతన పర్షియాదేశస్థుల పటములను (Maps) చూచిన వారు భూమి బల్లపరుపుగా యున్నట్లును, దాని అంచులచుట్టూ పర్వతములున్నట్లును ఆ పటములు తయారు చేసిరి. భూమి బల్లపరుపుగా యున్నదని క్రీ॥శ16వ శతాబ్దము వరకు ప్రజలు నమ్మిరి. అయితే కొలంబస్

అనునతడు బైబిలును చదివి, భూమి బల్లపరుపుగా లేదుగాని అది గుండ్రముగా ఒక గోళము వలె యున్నదని విశ్వసించెను. అందువలన తూర్పు దిశకు వెళ్లుటకు అతడు పశ్చిమదిశగా తన ప్రయాణమును ఆరంభించెను. మెజెల్లన్ అనునతడు తన అనుచరులతో సహా భూమిచుట్టూ పయనించి వచ్చిన తరువాతనే భూమి గుండ్రముగా యున్న గోళమని ప్రజలు విశ్వసించిరి. బైబిలు గ్రంధము విజ్ఞానశాస్త్రపు అచ్చుపుస్తకముగా వ్రాయబడకపోయినను, అందున్న కొన్ని వచనములు భూమి యొక్క వర్తులాకారమును ఖచ్చితముగ సూచించుచున్నవి. "ఆయన (దేవుడు) భూమండలము మీద ఆసీనుడై యున్నాడు" (It is God that sitteth upon the circle of the Earth) అని యెషయా 40:22లో వ్రాయబడి యున్నది. "ఆయన మహా జలముల మీద మండలము నిర్ణయించెను"(He setteth a circle upon the Face of the Deep) అని సామెతలు 8:27లో వ్రాయబడి యున్నది.

లూకా సువార్త 17వ అధ్యాయములో యేసుక్రీస్తు ఆయన రెండవ రాకడను గూర్చి యిట్లు చెప్పెను: "ఆకాశము క్రింద ఒక దిక్కు నుండి మెరుపు మెరసి, ఆకాశము క్రింద మరియొక దిక్కున కేలాగు ప్రకాశించునో, అలాగున మనుష్య కుమారుడు తన దినమున ఉండును" (లూకా 17:24). ఆయన రాకడ మెరుపు మెరసినంతత్వరగా యుండునని క్రీస్తు చెప్పెను. అయితే తరువాత ఆయన చెప్పిన సంగతిని గమనింపుము. ఆయన వచ్చినప్పుడు కొందరు నిద్రించుచుందురు అనగా అది వారికి రాత్రి సమయము; మరికొందరు పనిచేయుచుందురు అనగా అది వారికి పగటి సమయము. భూమి గుండ్రముగా నుండుటవలన యేసుక్రీస్తు వచ్చుసరికి కొందరికి పగటి సమయమగును, మరికొందరికది రాత్రి సమయమగును.

ఇట్టి వైజ్ఞానిక సంగతులనేకములు బైబిలునందుకలవు. అది దేవునిచే మానవులకు లిఖింపబడిన గ్రంధము. బైబిలు శత్రువులు ఆ గ్రంధము యొక్క పైపై పొరలనే చదివి తమ అజ్ఞానమును ప్రకటిస్తూ అది దేవుని గ్రంధము కాదు

గాని మానవ కల్పితవేయని చెబుతూయుంటారు. అయితే మానవులు ఇప్పుడిప్పుడే కనుగొనుచున్న అనేక వైజ్ఞానిక సంగతులు బైబిలునందుండుట మనము చూచియున్నాము. వాటిని వ్రాయించినవాడు మానవుడు కాదుగాని దేవుడే. బైబిలు గ్రంథకర్తయగు దేవుడే యేసుక్రీస్తును ఈలోకమునకు పంపెను. అందువలన "నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును" అని యేసుక్రీస్తు పలికెను (యోహాను 12:4). నేటి నిర్దేవులు, నాస్తికులు, చార్వాకులు యెహోవా దేవుని, యేసుక్రీస్తుని, పరిశుద్ధాత్మునిచే లిఖింపబడిన బైబిలు గ్రంథమును నిరాకరింప వచ్చును. అయితే అన్ని విషయములలోను సత్యమని విరూపింపబడిన బైబిలు గ్రంథము వారి తీర్పులోను కూడ సత్యమే యగునని జ్ఞాపకముంచుకొనుము. యేసుక్రీస్తును నమ్మి ఆయనకు విధేయుడవుకమ్ము. అప్పుడు నీవు తీర్పులోనికి రాక ఆయన యిచ్చు నిత్యజీవములో ప్రవేశించ గలవు.

– జాషువా గూటం

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న 'సత్యవాణి' టి.వి. కార్యక్రమములను ప్రతి మంగళవారం ఉదయం 6:30 గం॥లకు మాటీ.వి.లోను మరియు ప్రతి గురువారం ఉదయం 7:00 గం॥లకు 'విస్సా' ఛానల్ లోను మరియు ప్రతి శనివారం ఉదయం 6:30 గం॥లకు తేజ ఛానల్ లోను చూడండి.

ప్రకటన గ్రంథ ఉపదేశమాలిక -3

## దరిద్రులైన ధనిక సంఘము - స్ముర్న

(The Poor Rich Church)

ప్రకటన 2:8-11

**పరిచయం :** స్ముర్న పట్టణ జనాభా ఇంచుమించు రెండున్నర లక్షలు.

1. అది వ్యాపార పట్టణము.
2. అందమైన పట్టణం (Glory of Asia) ఆసియా యొక్క తేజస్సు అని పిలువబడేది.
3. ఏఫ్రొడైటీ, ఎస్కిలిపియోస్, జియోస్ అను దేవుండ్లను/దేవతలను అక్కడ ఆరాధించేవారు.
4. విశాల రాజమార్గములుండే పట్టణం. దానిలో ఒక క్రీడా ప్రాంగణము (స్టేడియం), గ్రంధాలయము లుండేవి. హోమర్ అనువాని యొక్క నివాస స్థలం అది.
5. స్ముర్నలో కైసరు చక్రవర్తిని ఆరాధించేవారు. రోమా సామ్రా జ్యాన్ని ఐక్య పర్చుటకు చక్రవర్తి ఆరాధనను వినియోగించే వారు. రోమా సామ్రాజ్యంలో ప్రజలు పలువిధముల లబ్ధిపొందేవారు. రాజ మార్గములలో దోపిడీ దొంగలు నిర్మూలించబడ్డారు. సముద్ర దొంగలు కూడ పారద్రోలబడ్డారు. రోమీయులు మంచి రోడ్లను నిర్మించారు. తపాలాశాఖను కలిగి యుండిరి. వారు కైసరును ఆరాధిస్తు సాంబ్రాణి పొగలనర్పించేవారు. రోమా ప్రభుత్వానికి అనుకూలుడో ప్రతికూలుడో తెలిసికొనే పరీక్షయిది. ఆ పౌరుడు కైసరును ఆరాధించు చున్నట్లు సంవత్సరాని కొకమారు ధృవపత్రము జారీచేయబడుచు యుండేది.
6. క్రైస్తవులు ఆ పనిని చేసేవారు కాదు. క్రీస్తు ఒక్కడే రాజులకు రాజును, ప్రభువులకు ప్రభువును (ప్రకట 17:14). అందువలన స్ముర్నలో క్రైస్తవునిగా యుండుట ప్రమాదమే.
7. ఆ పట్టణంలో యూదుల జనాభా ఎక్కువ యుండుట వలన కూడ క్రైస్తవులు హింస పొందారు. పోలికార్పును కాల్చి చంపిన కర్రలను

యూదులు సబ్బాతు దినమందు పోగుచేసి కొనేవారు. అంతిపయవలె అతడు ఒక హతసాక్షి (ప్రక 2:13).

8. ఏడు సంఘములకు వ్రాయబడిన వర్తమానాల్లో స్ముర్నకు వ్రాయబడినది చాల చిన్నదే అందులో అంతా అభినందనే.

I.లేఖకుని వర్ణన (ఇవ).

A.“క్రీస్తు మొదటివాడును కడపటివాడునైయున్నాడు” ప్రకటన 1:8లో ఆయన అల్ఫాయు, ఓమేగయునైయున్నాడు; ఆదియు అంతము ఆయనే.

ఈ మాటలు దేవుని కుమారుని నిత్యతత్వమును సూచించుచున్నవి. ఈ క్రైస్తవులు ‘రోమ్’ అనే శత్రువును ఎదుర్కొనుచున్నారు. రోమీయులకు రోమాయే నిత్యము వుండునది! అట్లుకాదని మనకు తెలును. యేసుకు కూడ యిది తెలుసు. ఆయనే నిత్యుడని, రోమా కంటె ముందు నుండే యున్నవాడని, రోమా తరువాత కూడ యుండువాడని ఆయన స్ముర్నలోని క్రైస్తవులను ప్రోత్సహింపజూచారు (ఆది.కా 1:1;యోహాను 1:1-3).

B. క్రీస్తు చనిపోయెను, గాని మరల బ్రదికెను.

కైసరులు వచ్చిపోతారు. గాని క్రీస్తు అట్లుకాదు. ఆయన చనిపోయి మరల బ్రదికాడు. ఇక ఎన్నటికి చనిపోడు.

అందువలన ఆయనకు మరణముపైని, పాతాళముపైని అధికారము కలదు. (ప్రక1:17-18). ఆయన మృతులలోనుండి లేచుట వలన దేవుని కుమారుడని మహిమా ప్రభావములతో నిరూపింపబడెను. (రోమా1:4). అది మన పునరుత్థానమునకు గ్యారంటీ (కొరింధీ 15:20). ఎంతమంది కైసరులు వచ్చిపోయినను, క్రీస్తుమాత్రం నిత్యము ఉండువాడు. క్రైస్తవులు వారికి గాని మరణమునకు గాని భయపడనక్కర లేదు. ఏలయనగా క్రీస్తు మృతుల లోకము పై అధికారము గలవాడు.

C. మనము మహమ్మదును గూర్చిగాని, బుద్ధుని గూర్చి గాని మరియే యితర నాయకులను గూర్చిగాని చెప్పు

నవుడు భూతకాలాన్నేవాడాలి. వారొకప్పుడు ఉండిరి. ఇప్పుడు లేరు. యేసు అట్లకాదు. ఆయన నిన్ననేడు నిరంతరము ఒకేరీతిగ యున్నారు. (హెబ్రీ 13:8). పునరుత్థానము క్రీస్తును మిగతావారినుండి వేరు చేయును.

**II. సంఘము మధ్యన క్రీస్తు (లివ).**

A. దీపస్తంభముల (సంఘముల) మధ్య క్రీస్తు సంచరించుచున్నట్లు ప్రక 2:1 చెప్పుచున్నది. క్రీస్తు తన ప్రజల మధ్య ఎల్లప్పుడు ఉంటారు. ఎక్కడ ఇద్దరు ముగ్గరు తన నామమున కూడియుంటారో వారి మధనే నుందునని ఆయన చెప్పెను (మత్త 18:20).

B. 'నేనెరుగుదును' అని ఆయన అన్నారు. స్ముర్న సంఘములో యేమి జరుగుచున్నదో ఆయన పరిపూర్ణముగా ఎరుగును.

నీ శ్రమను నేనెరుగుదునని ఆయన అన్నారు. శ్రమ అనగా అలసట వచ్చేంతవరకు కష్టపడుట. మృతులు తమ క్రియలను బట్టి గ్రంథములలో వ్రాయబడిన రీతిగా తీర్పునొందుదురు (ప్రక 20:11-12).

2. ఇక్కడ శ్రమ అనగా జీవితంలో సహజంగా కలుగు కష్టములుకాదు. ప్రభువు దినమందు తలనొప్పిగా యుంటే గొప్ప శ్రమ అనుభవించుచున్నట్లు కొందరు తలస్తారు! శ్రమ అనగా ఘోరమైన శోధన, క్లిష్ట పరిస్థితి, తీవ్రమైన శ్రమ అని యర్థము. స్ముర్నలోయున్న క్రైస్తవులు శారీరకంగా, మానసికంగా, ఆత్మీయంగా అపనిందలుపాలవుచుండిరి.

3. శ్రమలేకుండా మనం జీవిస్తామని యేసు ఎన్నడు వాగ్దానం చేయలేదు. "లోకములో మీకు శ్రమకలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించియున్నాను" (యోహాను 16:33). మనం శోధనలో (శ్రమలో) పడునప్పుడు మహానందమని యెంచుకోవాలి (యాకోబు 1:2-3). అగ్నివంటి మహాశ్రమ కలుగుచున్నపుడు ఏదో వింతసంభవించుచున్నట్లు మనం ఆశ్చర్యపడకూడదని పేతురు చెప్పాడు (1పేతురు4:12).

ఆయన నన్ను శోధించిన తరువాత సువర్ణము వలె కనబడుదునని యోబు చెప్పాడు (యోబు 23:10). పుటము వేయబడిన బంగారము వలె మనం పరిశుద్ధ పరచబడుటకు శ్రమలు ఒక దీవెనయే.

4. క్రీస్తు వారి దరిద్రతను కూడ ఎరిగి యున్నారు. దరిద్రత అనగా బొత్తిగా బీదతనం. హెబ్రీ క్రైస్తవులవలె ఈ సహోదరులు తమ ఆస్థిని కోల్పోయారు (హెబ్రీ 10:34). అట్టినష్టాన్ని వారెట్లు భరించారు? ఒకని కలిమివాని జీవమునకు మూలము కాదని యేసు చెప్పిన దానిని వారు అంగీకరించారు. (లూకా 12:15).

5. వీరు దరిద్రులైనను ధనవంతులేయని ప్రకటింపబడ్డారు. ధనవంతులు అంటే సమృద్ధిగా యున్న సంపన్నులు అనుభావం ఇక్కడున్నది. ఈ లోక రీత్యా వారు యేమీ లేనివారు గాని ఆత్మీయ ధనంతో నింపబడిన వారు (రోమా 8:17; యాకో 2:5; మత్తయి 6:19-21). వారు దరిద్రులైన ధనిక సంఘము! లవొదికయ సంఘము ధనవంతులే గాని ఆత్మీయంగా దరిద్రులు!

6. ఈ శిష్యులు ఎదుర్కొనుచున్న దేవదూషణను ప్రభువు ఎరుగును. యూదులు కాకయే తాము యూదులమని చెప్పుకొనుచున్నవారి వలన ఆ దేవదూషణ కలుగు చుండెను. వారు దేవుని ప్రజలు కారు; ఈ లోక దేవతయగు సాతాను సమాజమునకు చెందినవారు (2కొరింధీ 4:4). బాహ్యమందు సున్నతిపొందినవాడుగాక అంతరంగ మందు సున్నతిపొందిన వాడే యూదుడు (రోమా 2:28). గలతీయలో యున్న క్రీస్తుసంఘము లను దేవుని ఇశ్రాయేలు అని పౌలు సంబోధించాడు (గలతీ 6:16). దుర్భాషలాడుచు దేవదూషణ చేయబడుచున్నపుడు స్ముర్నలో సంఘము ఎట్లు తట్టుకొన్నారు? "నా నిమిత్తము జనులు మీమీద అబద్ధముగా చెడ్డమాట లెల్ల పలుకునపుడు మీరు ధన్యులు" అని యేసుచెప్పినది వారెరుగుదురు (మత్తయి5:12).

### III. క్రీస్తు యిచ్చిన ఆదరణ, ప్రోత్సాహము హెచ్చరిక, వాగ్దానము (10-11వ).

A. "నీవు పొందబోవు శ్రమలకు భయపడకుము" ఎందువలన? "ఆత్మను చంపనేరక దేహమునే చంపువారికి భయపడకుడి గాని, ఆత్మను దేహమును నరకములో నశింపజేయు వానికి మిక్కిలి భయపడుడి"యని క్రీస్తు పలికెను (మత్త 10:28). నిన్ను ఎన్నడు విడువను, ఎడబాయను అని ఆయనే చెప్పెను. గనుక నరమాత్రుడేమి చేయగలడు? (హెబ్రీ 13:5-6).

B. అపవాది వారిలో కొందరిని చెరలో వేయింపబోవుచున్నాడు. వారికి కొంత కాలము శ్రమ కలుగును. యిది విజానికి వారికి అభినందనయే. వారు సువార్త చాటుచున్నారు. అపవాదితో యుద్ధము చేయుచున్నారు.

C. "మరణము వరకు నమ్మకముగా యుండుము. నేను నీకు జీవకిరీట మిచ్చెదనను" వాగ్దానముతో యేసు వారిని ఆదరించెను (10వ). మనకు మరణము సంభవించినను ఆయనకు నమ్మకముగా యుండాలి. అట్లుంటే జీవకిరీటం మనదవుతాది. యిది రాజులు ధరించే రాజకిరీటము (diadem) కాదు. పందెములో గెలిచిన వానికి యిచ్చే విజయ కిరీటం (Stephanos) అది. శత్రువును గెలిచిన వానికి కూడ ఇయ్యబడే కిరీటం అది. పండుగ సమయములో గొప్ప ఆనందము తెలియజేయుటకు కూడ అట్టి కిరీటమియ్యబడుచుయుండేది.

D. మన కిరీటము బంగారము, ముత్యములతో యున్నది కాదు. అది జీవకిరీటము. "శోధన సహించువాడుధన్యుడు; అతడు శోధనకు నిలిచినవాడై ప్రభువు తన్ను ప్రేమించు వారికి వాగ్దానము చేసిన జీవకిరీటము పొందును" (యాకోబు 1:12). పౌలు ఇట్లు చెప్పుచున్నాడు: "పందెమందు పోరాడు ప్రతివాడు అన్ని విషయములందు మితముగా ఉండును. వారు క్షయమగు కిరీటమును పొందుటకును మనమైతే అక్షయమగు కిరీటము పొందుటకును మితముగా ఉన్నాము"

(1కొరింథీ 9:25). మనం నిత్యజీవ కిరీటము కొరకు శ్రమించు చున్నాము.

E. సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాటను వినవలెనని యేసు హెచ్చరించారు (11వ).

నాడు నేడు కూడ ఆత్మ దేవుని వాక్యము ద్వారా మాట్లాడుచున్నాడు! లేఖనములు దైవావేశములు (రోమా 8:16; యోహాను 16:13; 2తిమో 3:16-17; IIపేతురు 1:20-21).

F. చివరగా యేసు ఒక వాగ్దానము చేసారు.

ఈ క్రైస్తవులు జయిస్తు యుంటే రెండవ మరణము వారికి ఏ హాని చేయదు. మొదటి మరణాన్ని ఎవరు తప్పించుకోలేరు. "మనుష్యు లొక్కసారే మృతిబొందవలెనని నిర్ణయించబడెను" (హెబ్రీ 9:27). "ఆదాము నందు అందరు మృతి బొందుదురు" (I కొరింథీ 15:22).

G. రెండవ మరణం అనగా యేమిటి? అది అగ్ని గంధకములతో మండు గుండము. (ప్రకటన 20:14;218).

**ముగింపు:**

సుర్నకు వ్రాయబడిన వర్తమానములో మనం యేమి నేర్చుకొన్నాము?

1. సంఘము తన పని వలన దేవుని సంతోషపరచి ఆయన్ననుండి అభి నందనలు పొందవచ్చును.
2. క్రీస్తు యొక్క తత్వాన్ని గూర్చి నేర్చుకొన్నాము.
3. క్రైస్తవులకు శ్రమలు శోధనలు కలుగునని తెలిసికొన్నాము.
4. మన నిజమైన శత్రువు సాతాను (Iపేతురు 5:8).
5. దేవుని వాక్యము ద్వారా ఆత్మ చెప్పుమాటలను మనము విన వలెను.
6. మనం మధ్యలో చేతులెత్తేయ కూడదు. మన పరిస్థితులు ఎంత క్లిష్టముగా యున్నను ఎన్నడు విడిచి పెట్ట కూడదు.
7. క్రైస్తవులు నరకమును తప్పించుకొని పరలోకం చేరుకొవచ్చును. ప్రతి దినం మనం జయిస్తూయుండాలి. అప్పుడే విజేయులం!!

– జాన్ స్టేసీ

# సంఘనామము

**(Name of the Church)**

సంఘము వాక్యప్రకారమైనదయితే అది వాక్యము ననుసరించియున్న పేరును కలిగియుండవలెను. అయితే నేడు మానవ కల్పిత నామములు కలిగియున్న అనేక మానవ కల్పిత సంఘములున్నవి. ఇవన్నియును ఎట్లు వచ్చినవి? కొన్ని సంఘములు వాటిని స్థాపించిన వారి గౌరవార్థముగా వారి పేర్లచొప్పుననే పిలువబడినవి. ఉదాహరణకు "లూథరన్" అను నామము. కొన్ని సంఘములు అవి బోధించు బోధనుబట్టిగాని లేదా పనిచేయు పద్దతిని బట్టిగాని పిలువ బడుచున్నవి. కొన్నయితే ఒక దినమును ప్రాముఖ్యముగా నెంచి ఆ దినమును బట్టియే పిలువబడుచున్నవి. ఉదా: పెంతెకోస్తు, ఏడవదిన అడ్వెంటిస్టు వారు. మరికొన్ని వాటి పరిపాలనా పద్ధతిని బట్టి పిలువ బడుచున్నవి. ఇట్టి సంఘము లన్నియును క్రీస్తుకు చెందవలసిన మహిమ, స్తుతి, గౌరవము లను ఆయననుండి తీసివేసి వాటిని అరంభించిన మానవ నామములకు, బిరుదులకు ఇచ్చుచున్నారు.

మానవ కల్పిత నామములు, బిరుదులు సరియైనవి కావుఅని చెప్పుటకు అనేక కారణములున్నవి. మొదటిగా, అవి చీలికలు కల్గించును. దేవుడు కల్పించని భేధములను అవి కల్పించును. మానవులను అవి విడదీయును. ఆయన శిష్యులందరును ఏకమైయుండవలెనని క్రీస్తు యోహాను 17లో చేసిన ప్రార్ధనను అవి వ్యతిరేకించును. రెండవదిగా, లేఖన ముల యందు అవి ఖండించబడెను. 1కొరింథి 1:10-17లో మానవ కల్పిత నామములు ధరించుకొని గుంపులుగా చీలికలగుట దోషము అని అపొస్తలు డైన పౌలు తెలియజేసెను.

మూడవదిగా, అవి క్రీస్తు నామము నకు బదులుగా మనుష్యుల నామము లను కల్పించును. అయితే క్రీస్తు నామమును గూర్చి వాక్యము ఇట్లు చెప్పుచున్నది: "మరి ఎవరివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొంద వలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి

ఏనామమున రక్షణ పొందలేము" (అపో.కా. 4:12). నాలుగవదిగా, మానవ కల్పిత నామములు విశ్వాసులలో అపార్థములను, గందరగోళమును, విభిన్నతను కలుగజేయును. అవిశ్వాసమునకు అవి దారితీయును. ఐదవదిగా ఆ నామములు ధరించిన వారినందరినీ అవి క్రీస్తు నుండి తొలగించి నాశనమునకు నడిపించును. అందువలన మానవ కల్పిత నామములు పావమును, దోషమును అగును.

సంఘమునయితే క్రీస్తే స్థాపించెదనని వాగ్దానము చేసెను (మత్తయి 16:18). దానిని అయన తన స్వరక్తమిచ్చి సంపాదించెను (అపో.కా. 20:28). ఆయన దాని రక్షకుడు (ఎఫెసీ 5:23); దాని శిరస్సు ఆయనే (కొలస్స 118). అందువలన సంఘము దాని స్థాపకుని, నిర్మాణకుని, రక్షకుని, శిరస్సుగానున్న వానిని గౌరవించు నిమిత్తము ఆయన పేరునే సహజముగ ధరించుకొనును. గనుక పౌలు రోమాలో యున్న సంఘమునకు ఒక పత్రికను వ్రాయుచు "క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి" యనెడి శుభవచనమును వారికి పంపెను (రోమా 16:16). కొరింధులో నున్న సంఘములో "మీరు క్రీస్తు యొక్క శరీరమైయుండి వేరు వేరుగా అవయవములై యున్నారు" అని అతడు పలికెను (1కొరింధి 12:27). అయితే శరీరమే సంఘమై యున్నందున అతడు క్రీస్తు సంఘమును గూర్చి మాట్లాడుచున్నాడు (ఎఫెసీ 1:22, 23). అది దేవుని సంఘము (1కొరింధి 1:2,అపో.కా. 20:23). దేవుని రాజ్యము (ఎఫెసీ 5:5), అయన ప్రియకుమారుని రాజ్యము (కొలస్స 1:13), ప్రభువు రాజ్యము (2పేతురు.1:1). సంఘము (అపో.కా. 13:1), సజీవుడైన దేవుని సంఘము (1తిమోతి 3:15), జ్యేష్ఠుని సంఘము (హెబ్రీ 12:23) అనియు పిలువబడినది. ఇవన్నియును సంఘమును వర్ణించుచున్న బైబిలు పదములు, ఏదయితే దేవునిదో అది క్రీస్తుది కూడానని గుర్తుంచుకొనవలెను. పైనుదహరించబడిన నామములన్నియును క్రీస్తు స్థాపించిన సంఘమును సూచించున్నవి. అది క్రీస్తు సంఘము కాని యెడల మరి యెవరి సంఘము? సంఘమును వర్ణించు ఇన్ని పదములు వాక్యమునందుండగా క్రీస్తు

సంఘమును వేరొక నామముతో పిలుచువారు లేఖనముల నుండి దూరమైపోవుచున్నారు. గనుక మనము బైబిలుతో నిలిచి బైబిలు సంఘమును ఎట్లు సంబోధించుచున్నదో అట్లే మనము చేయుదుము. అప్పుడు మనము సరిగనుందము.

సంఘసభ్యుల నామమును కూడ లేఖనములు వివరించు చున్నవి. దేవుడు తన ప్రజలకు ఒక క్రొత్త నామమును ఇచ్చును అని ప్రవక్తయైన యెషయా ముందుగనే ప్రవచించెను (యెష 62:2). అనేక సంవత్సరముల తరువాత పౌలు ఆనామమును ధరించెను (అపో.కా. 9:15). గాని అన్యజనులు కూడ దేవుని వాక్యమునకు లోబడువరకు అది ఈయబడలేదు. ప్రభువు యొక్క శిష్యులు మొట్టమొదట అంతియొకయులో క్రైస్తవులనబడినప్పుడు ఇదంతయు నెరవేరెను (అపో.కా. 11:26). కొంతకాలమయిన తరువాత పౌలు అగ్రిప్ప రాజుకు వాక్యమును బోధించగా అతడు "ఇంత సులభముగా నన్ను క్రైస్తవుని చేయజూచుచున్నావే" అని పౌలుతో చెప్పెను (అపో.కా. 26:28). పేతురుకూడ ఇట్లు పలికెను: "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గుపడక, ఆ పేరును బట్టియే దేవుని మహిమ పరచవలెను" (1 పేతురు 4:16). దీనిని బట్టి క్రీస్తు అనుచరులు క్రొత్త నిబంధన కాలములో క్రైస్తవులనియు, కేవలము క్రైస్తవులనియు మాత్రమే మనకు విశదమగుచున్నది. ఈనాడు మనము కూడ అట్లే యుండ వలెనని ప్రభువు కోరుచున్నాడు. క్రైస్తవుడు అను పేరునకు మరికొంత కలిపిన నామమును మనము ధరించిన యెడల మనము నిజ క్రైస్తవులము కాము. క్రైస్తవుడు అను నామము లోకము నుండి ఒకని వేరుచేయును. ప్రభువు కోరునది కూడ అదే.

సంఘనామమందును, సభ్యుల నామమందును క్రీస్తు నామము హెచ్చించబడవలెను. ఎందువలన? ఏలయనగా అది కుటుంబ నామమయి నందు వలన (ఎఫెసీ 3:14,15). ఆ నామము అన్ని నామముల కంటె పై నామమయినందువలన (ఫిలిప్పీ 2:9-11), మరియు ఆ నామములోనే రక్షణ యున్నందు వలన (అపో.కా. 4:12). అందుచే మనము క్రీస్తు నామమందు విశ్వాసముంచవలెను

(1యోహాను 5:13). ఆ నామమును ఒప్పుకొన వలెను (2 తిమో 2:19), మారుమనస్సు పొంది ఆ నామమున బాప్తిస్మము పొందవలెను (అపొ.కా. 2:38). ఆ నామమున ఆరాధనకు కూడుకొనవలెను (మత్తయి 18:20), అంతయు ఆ నామమున చేయవలెను (కొలస్స 3:17). అట్లు చేయుటచే ఆయన నామమున మనము నిత్య జీవమును పొంద గలము (యోహాను 20:30, 31).

పై నుదహరించబడిన వాని నన్నిటిని గ్రహించిన తరువాత పేరులో ఏమియును లేదు అని ఎవరు చెప్పగలరు? మానవుల నామముల లోను, బిరుదులలోను ఏమిధమైన రక్షణ లేదు. వాటిని ధరించుకొనినవారు వాటి వలన నాశనమునకు పోవుదురు. అయితే క్రీస్తు నామమున మాత్రమే రక్షణ యున్నది.

–జె.సి.ఛోట్

## మారు మనస్సు కఠినమైన ఆజ్ఞా?

( Repentance : The hardest Command?)

బైబిలు చేయు బోధలలో, పాపముల విషయమై మారుమనస్సును గూర్చిన మన బాధ్యతను చాల తక్కువ గ్రహించు కొనుచున్నాము. బైబిలు దిగువ సంగతు లను ప్రకటించుచున్నది : 1. మానవ జీవనంలో పాపం ఒక వాస్తవం 2. ప్రతివాడు మారు మనస్సు పొందాలి. ఆదాము హవ్వల నుండి ఇశ్రాయే లీయులు నేర్చుకోవలసిన మొదటి పాఠం అది (ఆది.కా. 2,3). మానవ చరిత్ర అంతటిలోను అది నుండి అంతము వరకు పాపముల విషయమైన మారుమనస్సును గూర్చి బైబిలు చెప్పుచున్నది. పాపులు మారుమనస్సు పొందవలెనని అజ్ఞాపించుచున్నది మరియు ప్రజలు మారుమనస్సుపొంద బాధ్యులని ప్రకటించుచున్నది.

మానవుడు మారుమనస్సు పొందగా దేవుని పై దాని ప్రభావమును లేఖనములు తెలియజేయుచున్నవి. ఒకని జీవితంలో యున్న పాపములు క్షమింపబడుటకు మారుమనస్సు అత్యవుసరం (అపొ.కా. 2:38). ఒకని పాపములు తుడిచి వేయబడాలన్నా,

ప్రభువు సముఖమున విశ్రాంతి పొందాలన్నా అతడు మారుమనస్సు పొందాలి (అపొ.కా. 3:19).

మారుమనస్సు అనగా యేమిటో తెలిసికోకుండా ఒకడు మారుమనస్సు ఎట్లుపొందుతాడు? యేసు ప్రభువు, అపొస్తలులు, క్రొత్త నిబంధన లేఖనములు బోధించిన మారు మనస్సును గూర్చి తెలిసికోకుండా ఒకడు మారు మనస్సు ఎట్లు పొందుతాడు! మారుమనస్సును అర్థం చేసికోవాలి! మారుమనస్సు లేకుండా విశ్వాసము బాప్తిస్మము అనునవి వ్యర్థమే, అవి క్రీస్తులో క్రొత్త జీవితాన్ని కలుగ జేయనేరవు.

మారుమనస్సు అనగా నీ జీవితమును మార్చుకొనుట. నీ జీవితాన్ని పాపమునుండి మళ్లించి దేవుని వైపుకు త్రిప్పుటయని అర్థము. మారుమనస్సు నీ హృదయ పరిస్థితిని మార్చుటకు నడిపించునట్లు మనస్సును మార్చుకొనుట. అది నీ జీవితాన్ని మార్చుటకు సహాకరించుటలో నీ ప్రవర్తనను మార్చుటయని ఒకరు చెప్పారు. ఇందంతయు సత్యమే. అయితే నీ దైనందిన చర్యలలో దాని అర్థము నెరుగుదువా?

తప్పిపోయిన కుమారుని ఉపమానములో యేసు మారుమనస్సు యొక్క అర్థాన్ని వివరించారు (లూకా 15:11-24). ఒక మనుష్యుని చిన్న కుమారుడు తనకు వయస్సు రాగానే, తనతండ్రి యొక్కయు అన్నయొక్కయు అధీనమునుండి తప్పుకోవాలను కొన్నాడు. అతని యువక వయస్సు, అహంభావము అట్లు నడిపించాయి. ఆస్థిలో తనకు వచ్చు భాగమునడిగి దానిని పొంది అతడు దూరదేశమునకు పోయాడు. అతడు తన ఆస్థినంతటిని దుర్వ్యాపారము వలన పాడు చేసికొనెను. అదంతయు ఖర్చు అయిపోయిన తరువాత ఆదేశములో గొప్ప కరువు సంభవింపగా అతనికి తినుటకు ఎవడును ఏమియు ఇయ్యక పోయెను. అతడు యూదుడై యుండియు హేయమైన పందులు మేపు ఉద్యోగమునకు కుదిరెను (లేవీ 11:2, 4,7,8,). ఆకలికి తట్టుకొనలేక అతడు పందులు తినుపొట్టుతో తన కడుపును నింపు కొనగోరెను.

అట్టి అత్యవసర పరిస్థితిలో అతడు బుద్ధి తెచ్చుకొన్నాడు. తన కంటే తన తండ్రి సేవకులు మంచి స్థితిలో యున్నారని అతడు గ్రహించుకొనెను. అతడు తన తప్పులను గూర్చితానే బాధ్యుడనని గ్రహించుకొనెను. ఆ క్షణంలోనే అతడు దేవునికిని తన తండ్రికిని విరోధముగా పాపము చేసెనని గ్రహించుకొనెను. దాని నుండి బయట పడడానికి నిశ్చయించుకొనెను.

అది కఠినమైన నిర్ణయం! అతడులేచి తండ్రియొద్దకు వెళ్లి తన పాపము నొప్పుకొని, సేవకులలో ఒకనిగా చేర్చుకొనుమని అడుగుటకు నిశ్చయించుకొనెను. అట్టి విన్నపము చేయుటకు హక్కేమియు లేదు. కుమారునిగా యుండే అర్హత అతడు కోల్పోయాడు. అయితే అతడు తిరుగు ప్రయాణం మొదలెట్టాడు. అది సుదీర్ఘ ప్రయాణం, అతని తండ్రి అతనిని అంగీకరిస్తాడా? అతని ఆకలి తీరునా? తండ్రి అతని గూర్చి సిగ్గు పడునా? సేవకులలో ఒకనిగానైనా చేర్చుకొనునా? ఫలితమేలాగున్నను సరే, అతడు లేచి తిరిగి వెళ్లాడు.

మారుమనస్సు యొక్క శక్తివంతమైన వర్ణనయిది. మారుమనస్సును ఈ కధనము చక్కగా చిత్రీకరించుచున్నది. అతడు తన్నుతాను మోసగించుకొనుట ముగించుకొని తన జీవిత నిజపరిస్థితిని సరిగా అంచనా వేసుకొన్నాడు, తన పాపమును, అవజయమును, పొరబాట్లను గ్రహించుకొన్నాడు, తన నిర్ణయాలను బట్టే తన జీవితంలో పాపము ప్రవేశించిందనే సత్యాన్ని అంగీకరించాడు. తన ప్రవర్తన విషయమైన తన బాధ్యతను పూర్తిగా అంగీకరించాడు. అతని పనికిమాలిన ప్రవర్తనను మార్చుకొన్నాడు. పందుల పాకలో నుండి బయటపడ్డాడు. యింటికి చేరుకొన్నాడు, తనను గూర్చిన సత్యాన్ని ఒప్పుకొన్నాడు.

మనలను క్షమించే దేవుని తత్వాన్ని తండ్రిలో మనకు ప్రగాఢంగా హత్తుకొనే లాగ వర్ణించబడింది. చిన్న కుమారుడు యింటిని విడిచి వెళ్లిన నాటి నుండి తండ్రి అతని కొరకు అనుదినం కనిపెట్టుచూనే యున్నాడు. దూరమున చింపిరి గుడ్డలతో అతడు కనబడగానే, తండ్రి అతన్ని గుర్తుపట్టాడు, అతడు పరుగెత్తికొని వెళ్లాడు, ప్రేమతో అతని మెడమీద పడి ముద్దుపెట్టుకొన్నాడు కౌగిలించుకొన్నాడు. కుమారుడు చేస్తున్న పాపపుటొప్పుకోలును సరిగ్గా విన్నాడో లేదో తెలియదు గాని కుమారుని మారుమనస్సు యదార్థం అని అత[illegible] రుగును! అతన్ని కుమారునిగ[illegible] అంగీకరించాడు, కుమారత్వాన్ని మర[illegible] ప్రతిష్ఠించాడు. గొప్ప విందు చేయించాడు. ఏలయనగా చనిపోయిన అతని కుమారుడు మరల బ్రదికాడు!

అదీ మారుమనస్సు. మన[illegible] మారుమనస్సు యొక్క ప్రభావం దేవుని మీద అంత ఉంటాది. అది నీ జీవితంలో కూడ సంభవిస్తాది - నీమా మార[illegible] మనస్సు పొందినప్పుడు!!

– డేవిడ్ ఛాడ్వెల్

# సూక్ష్మంగా
## (Simplifying)

అది చాలా కష్టమైన రోజు. యేసు ఆకలి గొనియుండెను. గాని భోజనం చేయలేక పోయెను. (మత్తయి 21:18,19). దేవాలయములో ప్రవేశించగా ఆయన అధికారము సవాలు చేయబడెను (మత్తయి 21:23). తరువాత ప్రధాన యాజకులును పరిసయ్యులును ఆయనను పట్టుకొన జూచిరి గాని జన సమూహమునకు భయపడి కనిపెట్టికొనియుండిరి (మత్త 21:45,46). గాని తమ గత కాలపు శత్రువులగు హేరోదియులతో కలిసి "కైసరుకు పన్నిచ్చుట న్యాయమా? కాదా?" యనే ప్రమాదకరమైన ప్రశ్ననడిగిరి (మత్త 22:17). ఈ ప్రశ్నకు ఆయన ఏరకమైన సమాధాన మిచ్చినా అది అలజడిని రేకెత్తించ గలదు.

జాతియ వాదులు కైసరుకు పన్నుకడితే యోహోవాను తిరస్కరించి కైసరునే రాజుగా ఎంచుకొన్నట్లగునని వాదించేవారు. ఇశ్రాయేలుకు యెహోవా ఒక్కడే రాజు! అవునని యేసు జవాబిస్తే తన ప్రజల మనోభావాలను గాయపర్చడమే గాక తానే మెస్సీయ నని,రారాజునని ఆరోపించుకొనడంలో కూడ అర్థం వుండకపోవును. కాదు అని జవాబిస్తే ఆయన రోమా ప్రభుత్వము పై తిరుగుబాటు చేసిన వాడవుతారు. కాదు అని ఆయన జవాబిస్తే జెలోతే లనబడు వారి మాటలు ప్రోత్సాహించినట్లుగును.

ఇంత ప్రమాదముతో నిండుకొని యున్న వాతావరణాన్ని ప్రభువు చాల సూక్ష్మంగా పరిష్కరించారు. "యేసు వారి చెడు తనము నెరిగి... నన్నెందుకు శోధించుచున్నారు? పన్నురూక యొకటి నాకు చూపుదని వారితో చెప్పగా వారాయన యొద్దకు ఒక దేనారము తెచ్చిరి. అప్పుడాయన ఆ రూపమును పై వ్రాతయు ఎవరివని వారి నడుగగా వారు కైసరు వనిరి. అందు కాయన అలాగైతే కైసరువి కైసరునకును, దేవునివి దేవునికిని చెల్లించుడని వారితో చెప్పెను!" (మత్తయి 22:18-21). సూక్ష్మంగా చెప్పాలంటే ఆయన అసలు సమస్యను పరిష్కరించెను. వీరిలో ఎవరికి? ఎవరో

ఒకరికా? "ఇద్దరికీ"! వారీమాట విని ఆశ్చర్యపడి ఆయనను విడిచి వెళ్లిపోయిరి.

ఆనాడున్న విపరీతమైన ప్రజాసమస్యలను యేసు సునాయాసముగా పరిష్కరించెను. ఏడుగురిని వివాహము చేసికొనిన స్త్రీ విషయంలో గాని, వ్యభిచారములో పట్టుబడిన స్త్రీ విషయంలో గాని, ఏది శ్రేష్టమైన ఆజ్ఞ అనే ప్రశ్నకు జవాబిచ్చుటలో గాని, దేవుని యొక్క సూక్ష్మ జవాబు మానవుని గందర గోళమును పరిష్కరించింది. "మీరు లేఖనములను గాని దేవుని శక్తిని గాని ఎరుగక పొరబడుచున్నారని" యేసు వారి సమస్యలకు మూల కారణాన్ని ఎత్తిచూపించారు (మత్త 22:29).

ఆనాటి వాగ్వాదమును ఆయన వారికి ఒక ప్రశ్నవేసి ముగించెను: "క్రీస్తును గూర్చి మీ కేమితోచుచున్నది? ఆయన ఎవరి కుమారుడని ఆయన అడిగెను. వారు ఆయన దావీదు కుమారుడని చెప్పిరి. అందుకాయన ఆలాగైతే నేను నీశత్రువులను నీ పాదముల క్రింద ఉంచు వరకు నీవు నా కుడిపార్శ్వమున కూర్చుండుమని ప్రభువు నా ప్రభువుతో చెప్పెను అని దావీదు అయనను ప్రభువని ఏల చెప్పుచున్నాడు? దావీదు ఆయనను ప్రభువని చెప్పిన యెడల ఆయన ఏలాగు అతనికి కుమారుడగును?" (మత్తయి 22: 42-45).

ఎవరు? ఏమిటి? ఎందుకు? దేవుడు మన ప్రశ్నలకు జవాబిచ్చుట మాత్రమే గాక, వాటిని మనం అర్థం చేసికొనుటకు సూక్ష్మీకరించును! తరువాత మనం యిష్టపడితే ఆయన చిత్తమును జరిగించుటకు తగిన శక్తినను గ్రహించుము!

-జెరిల్ క్లయిన్

గమనిక: సత్యవాక్కు కావలసిన వారు సంవత్సరమునకు
50/-రూ॥లు చందా విధిగా పంపించవలయును.
SATYA VANI, P.O.BOX-80, KAKINADA - 533 001.

బైబిలు లెర్నింగ్ సెంటర్‌ను సోదరి కవితా గూటం గారు రిబ్బను కత్తిరించి పున:ప్రతిష్ట చేసిరి. ఆ సందర్భముగా ఏర్పాటు చేయబడిన కూటమునకు సోదరులు రిక్కీ గూటం గారు అధ్యక్షతవహించిరి. సోదరులు ఎ.జ్ఞానరాజుగారు ప్రార్థించిరి, లైబ్రరీయొక్క విశిష్టతను వివరించిరి. సోదరులు జాషువా గూటం గారు వాక్య పరిచర్య చేసిరి. సోదరులు కృపారావు, భాస్కరరావు గార్లు అభినందనలు తెలియజేసిరి.

యూత్ మినిస్టర్ వి.రాజావిజయ్‌కుమార్ గారు కార్యక్రమమునంతా పర్యవేక్షించిరి. యిదివరలో ఈ లైబ్రరీ మరియు లెర్నింగ్‌సెంటర్ అదే ప్రాంతములో యుండినను ఇప్పుడది సోదరులు వి.సుదర్శనరావుగారి నిర్విరామ కృషి వలన స్వంత భవనములోనికి, శాశ్వతముగా మార్చబడినది. ఈ విషయంలో సుదర్శనరావ్ గారి కృషి ప్రశంసనీయము. నాటి కార్యక్రమమునకు వచ్చిన వారందరికీ సుదర్శనరావ్ దంపతులు చక్కటి విందునేర్పాటు చేసిరి.

సెప్టెంబరు 13వ తేదీనాడు రిక్కీ గూటం గారు నడిపూడి, బండార్లంక, సత్తెమ్మచెట్టు, మెట్టలంక గ్రామములలో యున్న వరద బాధితులకు బియ్యం, బట్టలు అందజేసి సంఘములను ఆదరించిరి. ప్రతిచోట వాక్యపరిచర్య చేసిరి. నడిపూడిలో సోదరులు డి.చిరంజీవి గారు వాక్యపరిచర్య చేయుచున్నారు.

సెప్టెంబరు 14వ తేదీనాడు పశ్చిమ గోదావరి జిల్లా కరుగోరుమిల్లి, తామరాడ గ్రామములలో యున్నవారికి రిక్కీ గారు పై విధముగా వరద సహాయము చేసిరి.

సెప్టెంబరు 20వ తేదీ బుధవారం ఆచంట మండలం పెల్లికూతురమ్మ చెరువు గ్రామములో జాషువా గూటం గారి ఆధ్వర్యమున నిర్మించబడిన క్రీస్తు సంఘ ఆలయమును రిక్కీ గూటం గారు రిబ్బను కత్తిరించి ప్రభువు పనికి ప్రతిష్టించిరి. స్థానిక సంఘము ఘనముగా ఆకార్యక్రమమును నిర్వహించిరి. సోదరులు ఎ.విజయరాజు అక్కడ సువార్త చాటుచున్నారు.

సెప్టెంబరు 23వ తేదీ శనివారం అనపర్తి మండలం జి.దొంతమూరులో అక్కడి సంఘము నిర్వహించిన స్త్రీల కూటములో సోదరి కవితా గూటం గారు

వాక్యపరిచర్య చేసిరి. సత్యవాణి ఆఫీసులో పనిచేయుచున్న కొందరు సహోదరీలు కూడ ఆ కూటమునకు కబితాగారితో కలసి వెళ్లిరి.

సెప్టెంబరు 25వ తేదీ సోమవారం వి.సావరం గ్రామములో జరిగిన స్త్రీల కూటములో సోదరి కబితా గూటం గారు వాక్య పరిచర్య చేసిరి. పై రెండు గ్రామముల లోను సోదరులు సుగుణరావు గారు వాక్యపరిచర్య చేస్తు దేవుని పనిని సమర్ధవంతముగా చేయుచున్నారు.

సెప్టెంబరు 26-28 తేదీలలో రిక్కీ గూటం గారు విశాఖపట్టణం, అరుకు ప్రాంతాలను సతీసమేతముగా దర్శించిరి. సెప్టెంబరు 29వ తేదీ నాడు రామచంద్రపురం అగ్రహారములోయున్న క్రీస్తుసంఘ కూటములో రిక్కీ గారు సతీసమేతముగా హాజరై వాక్యపరిచర్య చేసిరి. అగ్రహారములోను, ఓదూరు లోను సోదరులు పి.సుందర్రావుగారు క్రీస్తు కొరకు నిర్విరామ కృషి చేయుచున్నారు.

**వోయిస్ ఆఫ్ ట్రూత్ ఇంటర్నేషనల్ వాల్యూమ్-7 ఇప్పుడు లభ్యమగు చున్నది. వలయు వారు సత్యవాణికి వ్రాసి ఉచితముగా పొందవచ్చును.**

RNI Regd. No. 6997/98
Postal Regd. No. AP/KD-02/2006-2008

To

From:

SATYA VAKKU
P.O. Box 80, Kakinada - 533 001

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambhamurthy St. Kakinada - 533 004